క్లుప్తంగా

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

చింతపల్లి : మండల కేంద్రంలోని షిర్డీ సాయి నాథుడి దేవాలయం ఎదుట ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేర్, ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు కల్యాణోత్సవం

పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి మండలంలోని కోదండాపురంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గజ్జెల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కల్యాణోత్సవానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

నాకు న్యాయం చేయండి

● బాధితుడు ప్రవీణ్‌కుమార్

మిర్యాలగూడ టౌన్ : వైద్యసేవల విషయంలో తనకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి న్యాయం చేయాలని బాధితుడు ప్రవీణ్‌కుమార్ వేడుకున్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు ఆరోగ్య బాగోలేనప్పుడు పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకుంటే అక్కడ సరిగా వైద్యం చేయలేదని ఆరోపించారు. తను అప్పులు తీసుకొచ్చి మరి వైద్యం చేయించుకున్నాని తనకు న్యాయం చేయాలని బాధితుడు వేడుకున్నాడు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ బాధితుడి పక్షాన మాట్లాడుతుంటే ఆస్పత్రి యాజమాన్యం తనపై కేసు పెట్టేందుకు ప్రయత్నించిందని తెలిపారు. వైద్యులంటే తనకు ఎంతో గౌరవమన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఏడుకొండలు, అశోక్, లింగయ్య, వజ్జగిరి అంజయ్య, కాశీ, శ్రీనివాస్ ఉన్నారు.

వన్‌టౌన్ సీఐ బదిలీ

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ వన్‌టౌన్ సీఐ పీఎన్‌డీ. ప్రసాద్‌ను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నెల రోజుల క్రితమే వన్‌టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్‌ను పార్లమెంట్ ఎన్నికల నిబంధనలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయనను హైదరాబాద్ కమిషనరేట్‌కు బదిలీ చేసినట్లు తెలిసింది.

ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం రాయితీ

కొండమల్లేపల్లి : దేవరకొండ మున్సిపల్ పరిధిలో 2022–2023 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను బకాయిదారులకు 90శాతం రాయితీ వర్తింపజేస్తున్నట్లు దేవరకొండ మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 27వ తేదీ వరకు ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెలలోగా ఆస్తి పన్ను బకాయి చెల్లించని పక్షంలో ఏప్రిల్1 తర్వాత వచ్చే ఆర్థిక సంవత్సరానికి చేర్చబడుతుందని, ఆ తదుపరి రాయితీ అవకాశం ఉండబోదని పేర్కొన్నారు.

మొదటి ప్రయత్నంలోనే రెండు ఉద్యోగాలు



హాలియా : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన జబ్బు మధు మొదటి ప్రయత్నంలోనే గురుకుల పీజీటీ, జేఎల్ ఉద్యోగాలు సాధించాడు. ప్రస్తుతం మధు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వ విద్యాలయంలో సాహిత్యంలో రుద్రమదేవి అనే అంశంపై పరిశోధన చేస్తున్నాడు. గ్రామానికి చెందిన మధు ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థికసాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన కాంపల్లి సైదమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా డిండి యువత చేయూత వారి ఆధ్వర్యంలో సైదమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థికసాయంగా మృతురాలి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో చేయూత కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ఏటి.కృష్ణ, నరేష్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదరావుకు నివాళి



నివాళులర్పిస్తున్న మున్సిపల్ అధికారులు

హాలియా : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతిని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అలీ, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఎం.ఏ రషీద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ : కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకూడదని, తాగునీటి ఇబ్బందులు ఎదురైతే ఆ సమస్యను వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు గ్రామాల్లో తాగునీటి ప్రతిపాదనలు వెంటనే అందించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మిర్యాలగూడ మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విధులపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, ఎంపీటీసీలు ఇబ్రాయిల్, అరుణ, రత్నకుమారి, సుజాత, వెంకటరమణ, వెంకటమ్మ, పద్మ, ఆకుమర్తి గణేష్, కలమ్మ, ధర్మ, వెంకటేశ్వర్లు, ఇస్లావత్ సుజాత, టి.సైదులు, కోఆప్షన్ బాషామియా, ఎంపీడీవో ఎం.శేషగిరిశర్మ, కార్యాలయ పర్యవేక్షకులు కరుణాకర్ రావు, డీఈఈ ఆదినారాయణ, తహసీల్దార్ హరిబాబు, ఎంఈవో బాలాజీనాయక్, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి మల్లేశ్వరి, ఆకుల పరమేశ్వరి, సుజాత, నాగమణి, షాహీన్, భవాని, కవిత, విజయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన కరపత్రం ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోవిందమాంబా సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కరపత్రాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శనివారం సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు అన్నభిమోజు నాగార్జునాచారి, ఆలయ కమిటీ అధ్యక్షులు గడగోజు చంద్రశేఖర్, ఆలయ కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షులు చేర్యాల వెంకటాచారి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి గోవర్ధనాచారి, కోశాధికారి మండలోజు సైదాచారి, ఉపాధ్యక్షులు నజ్జల రవీంద్రారెడ్డి, సహాయ కార్యదర్శి అనుముల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సిరసనగండ్ల ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నీ అమలుచేస్తాం

● సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



జీరో కరెంట్ బిల్లులను అందజేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి సాగర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాయకునితండా, తిమ్మాయిపాలెంలో ప్రభుత్వం ఆరుగ్యారంటీల్లో గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, జిల్లా నాయకులు గడ్డం సాగర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణనాయక్, ఉపాధ్యక్షుడు లాలునాయక్ , మునినాయక్, శౌరినాయక్, నాగేందర్ నాయక్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



హజారిగూడెంలో ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ సుమతిపురుషోత్తం

హాలియా : అంగన్‌వాడీ ప్రహరీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమానాలు ఉండాలని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అన్నారు. శనివారం ఆమె మండలంలోని హజారిగూడెం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ షేక్ జబిన్ పాషా, బీఆర్‌ఎస్ పార్టీ మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, నాయకులు భాస్కర్ రావు, పోషం శ్రీనివాస్‌రెడ్డి, స్వామి వెంకట్‌రెడ్డి, వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సతీష్, వంశీ, అహమ్మద్ హుస్సెన్, అర్వ వెంకట్‌రెడ్డి, నాగయ్య, ఆంజనేయులు, బాస్కర్, రాజ్‌కుమార్, విజేందర్‌రెడ్డి, వెంకన్న, స్పెషల్ ఆఫీసర్ సరిత, పంచాయతీ కార్యదర్శి గిరి, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గ, అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మిర్యాలగూడలో భారీ ఆంజనేయ విగ్రహం ఏర్పాటు



నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, చిత్రంలో మున్సిపల్ చైర్మన్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బైపాస్ రోడ్డులోని హనుమాన్ సర్కిల్ వద్ద 54 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. శనివారం విగ్రహ ఏర్పాటుకు ఆలయ కమిటీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి దంపతులు నిర్మాణ పూజలు చేశారు. అనంతరం మొదటి స్లాబ్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నిర్మాణ పనులు ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణలోనే అతిపెద్ద విగ్రహం మిర్యాలగూడలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎస్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్దార్థ మాట్లాడుతూ భారీ విగ్రహం ఏర్పాటుకు దాతలు ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేశ్, రేపాల పురుషోత్తంరెడ్డి, కర్నాటి ప్రభాకర్, డబ్బీకార్ మల్లేష్, బంటు వెంకటేశ్వర్లు, గాయం ఉపేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు శేఖర్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్, సంజాతనవాజ్, దుర్గాసత్యం, గోవింద్‌రెడ్డి, వజ్రం, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం



విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న రెవరెండ్ డాక్టర్ మాత్యు కల్లి కట్

పెద్దవూర : పాఠశాల దశనుంచే విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందిస్తు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని సుపీరియర్ జనరల్ ఆఫ్ హెరాల్డ్ ఆఫ్ గుడ్ న్యూస్ రెవరెండ్ మాత్యు కల్లికట్ అన్నారు. శనివారం మండలంలోని చలకుర్తి ఎక్స్ రోడ్డులోని డివైన్ మెర్సీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాని లక్ష్య సాధనకు నిరంతరం పాటుపడాలని సూచించారు. చదువు, ఆటలు, సాంస్కృతిక కళలలో విద్యార్థులు సాధించిన ప్రగతిపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్‌లను అందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురికి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెవరెండ్ హెర్మన్ రాజ్, ఫ్రాన్సిస్, కె.ఆరోగ్యరాజ్, రాజశేఖర్, ఎం అలెగ్జాండర్, పుష్పరాజ్, మధు, సుందరం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులు సద్వినియోగం చేసుకోవాలి



డ్రైయినేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ పాండమ్మ

త్రిపురారం : ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. శనివారం మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో రూ.5లక్షలతో నిర్మిస్తున్న నూతన మురుగు కాలువ పనులకు జెడ్పీటీసీ ధనావత్ భారతీతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనుముల పాండమ్మ మాట్లాడుతూ.. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, ఎంపీడీఓ సత్యప్రభ, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, రాసికప్పు హనుమయ్య, బాలసైది రెడ్డి, నారాయణమ్మ, రవి, సైదులు, సైదులు, సత్యం, రాసికప్పు సైదులు, నర్సయ్య పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డి ఆశయాలను సాధించాలి



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : గాదె శ్రీనివాసరెడ్డి ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం రామచంద్రగూడెంలో శ్రీనివాసరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాను నమ్ముకుని అనేక ఉద్యమాలు చేశారని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గాదె పద్మ, మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, మంగారెడ్డి, సత్యనారయణరావు, రామ్మూర్తి, రామారావు, పరశురాములు, గోవర్ధన, మల్లయ్య, పూలమ్మ, పాపారావు, కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతాయి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నాగార్జునసాగర్ : క్రీడలు మానసిక ఆరోగ్య, వ్యక్తిత్వ వికాసంతో పాటు ఎదుగుదలకు తోడ్పడుతాయని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. కుందూరు జానారెడ్డి చాలెంజర్ ట్రోఫీ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ పోటీలు తిరుమలగిరి (సాగర్) మండల ఎంపీపీ భగవాన్‌నాయక్‌తో కలిసి బుధవారం రాత్రి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణలోని 33జిల్లాల క్రీడాకారులతో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఈ కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫ్లడ్‌లైట్ల వెలుగులో క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం 33జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాట్‌పై ఆడే కబడ్డీ ఆటను తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.కర్తయ్య నల్లగొండ జిల్లా కబడ్డీ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకరావు,ముచ్చర్ల ఏడుకొండలు,అయ్యప్పరెడ్డి,వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం



డిండి : సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



పెద్దఅడిశర్లపల్లి : నేనావత్‌తండాలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : గ్రామీణ ప్రాంతాలాభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు కందుకూర్, రహమంతాపూర్, వావిల్‌కొల్, బ్రాహ్మణపల్లి, సింగరాజుపల్లి, తవక్లాపూర్, గోనకొల్, ప్రతాప్‌నగర్, గోనబోయనపల్లి గ్రామాల్లో సీడీఎఫ్, ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులతో ఏర్పాటు చేసే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు నెలలో కొనసాగిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనతో ప్రజల నుంచి మంచి ఆదరణ చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు అవాస్తవమైన విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని నరసింహరావు, మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, పీఏసీఎస్ విజయ్‌కుమార్, ఎంపీటీసీలు శేఖర్‌రెడ్డి, ఏటి.రాధిక కృష్ణ నాయకులు రాంకిరణ్, భాస్కర్‌రెడ్డి, దామోదర్ రావు, లక్పతినాయక్, శ్రీను, రేఖ్యానాయక్, వెంకటయ్య, లోక్యా, శశిధర్‌రెడ్డి, సాయి, నరేష్, లక్ష్మణ్ నాయకులు బుచ్చిరెడ్డి, మైనోద్దీన్ పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

పెద్దఅడిశర్లపల్లి : నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని రాంపురం గ్రామపంచాయతీ నేనావత్‌తండాలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణిఏవిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు, వేణుధర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ అర్వపల్లిసరితానర్సింహా, మధుసూధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ఎల్లయ్య, బోడ్యానాయక్, సతీష్‌రెడ్డి, సత్యనారయణగౌడ్, లక్ష్మణ్‌నాయక్, రామస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని వర్ధమానిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గుంటిమడుగులో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఏవి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని మంత్రికి వినతి



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న లింగంగౌడ్

మిర్యాలగూడ టౌన్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ శనివారం బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం అలసత్వం కారణంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఉద్యోగ రిక్రూట్‌మెంట్ సమయంలో, పై చదువులకు వెళ్లేటప్పుడు విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికేట్లు ఇవ్వకుండా వారి జీవితాల్లో విద్యా సంస్థల యాజమన్యాలు ఆడుకుంటున్నాయని తెలిపారు. స్కాలర్‌షిప్ విడుదల చేసి విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అమరేందర్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా స్థానిక ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జి.రాంరెడ్డి దూర విద్యా కేంద్రం ఉస్మానియా ఆడిటోరియంలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంఘం బలోపేతంతో పాటు విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మధుసూదన్, కార్యదర్శి రమేశ్, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, రాంమోహన్, గాదే రవీందర్‌రెడ్డి, కెకె జయరాజ్, శ్రీపతి శ్రీనివాస్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

విధిగా పోలియో చుక్కలు వేయించాలి



అడవిదేవులపల్లి : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

కొండమల్లేపల్లి : ఐదేళ్లలోపు పిల్లలకు విధిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని మండల వైద్యాధికారి ఆర్. ఉషారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కొండమల్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని ఆయా గ్రామాల్లో 24రూట్ల ద్వారా 3238 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ ఆధ్వర్యంలో పల్స్ పోలియోను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం విద్యార్థులు, వైద్యబృందం, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ 0–5 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్యాధికారులు శ్రీదేవి, సయ్యద్ ఇక్బాల్‌లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో 2400మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

హాలియా సీఐగా జనార్దన్‌గౌడ్



బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ జనార్దన్‌గౌడ్

హాలియా : హాలియా సర్కిల్ నూతన సీఐగా జనార్దన్ గౌడ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. 20 రోజుల క్రితం హాలియా సీఐగా వచ్చిన రాఘవరావు బదిలీపై నల్లగొండ డీఎస్‌బీకి వెళ్లగా ఆయన స్థానంలో నల్లగొండ స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తున్న జనార్దన్ గౌడ్ బదిలీపై హాలియాకు వచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

ధరణి దరఖాస్తుల స్వీకరణ

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో శనివారం ధరణిలో ప్రభుత్వ భూములను నమోదు చేసేందుకు రైతుల నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఠాకూరు రామకృష్ణ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ నమోదు చేసుకున్న దరఖాస్తులను మండల తహసీల్దార్ కార్యాలయంలో గాని, పంచాయతీల్లో సంబంధిత రెవెన్యూ అధికారులు దరఖాస్తులు ఇవ్వాలన్నారు.అనంతరం దరఖాస్తులను పరిశీలించి అధికారులకు నివేదిక అందిస్తామన్నారు. ఆయన వెంట సర్వేయర్ లక్ష్మణ్‌లతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే మాస్టర్ శ్రీనివాస్‌కు సుమన్ అభినందన

నిడమనూరు : మండలానికి చెందిన మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్ పోతుగంటి శ్రీనివాస్‌ను సినీ నటుడు, సుమన్ టోటాఖాన్ అకాడమీ చైర్మన్ సుమన్ అభినందించారు. నిడమనూరు, పీఏపల్లి మండలాల్లో శ్రీనివాస్‌ను ప్రభుత్వ పాఠశాల బాలికలకు కరాటేలో శిక్షణ ఇస్తున్నందుకు మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తరి రాము, బాలునాయక్ ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

కొండమల్లేపల్లి : ఈనెల 17న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు దేవరకొండలో ఆ సంఘం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. మాదిగ, మాదిగ ఉపకులాల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, మాతంగి కాశయ్య, రఘు, రాములు, నగేశ్, చిన్నముత్యాలు, ఆరెకంటి జంగయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి పలువురిని ఆకట్టుకున్నారు. కలెక్టర్‌గా అశ్విత, డీఈఓగా ఈశ్వరీ, ఎంఈఓగా వరుణ్‌సాయి, హెచ్‌ఎంగా హిందూలు వ్యవహారించారు.అనంతరం ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కృష్ణ, విద్యుత్ లైన్‌మెన్ రామచంద్రయ్య, స్థానికులు అయోధ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.